

మన
భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

PND 24NEWS

ఆదివారం 18 అక్టోబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2

కవులు రచయితలు సామాజిక చైతన్యం తీసుకురావాలి

భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

కవులు రచయితలు తమ రచనల ద్వారా సామాజిక చైతన్యం తీసుకురావాలని సూర్యాపేట జిల్లా కవులు రచయితల సంఘం నూతన అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ మినీహాల్లో జిల్లా రచయి తల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, మనం వికాస వేదిక అధ్యక్షులు, కవి రచయిత పెద్దిరెడ్డి గణేశుని జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ప్రముఖ కవి పిల్లలమర్రి పినవీరభద్రం కళాపీఠం వ్యవస్థా పకులు శీలా అవిలేను ను ప్రధాన కార్యదర్శిగా, సీనియర్ రచయిత ఆలేటి శంకర్ ను సంఘం గౌరవ అధ్యక్షులుగా, గౌరవ సలహాదారులుగా బెల్లంకొండ శ్రీరాములు, గడ్డం నర్సయ్య, తుమ్మరాజా, ధర్మారి వెంకటేశ్వర్లు, పుప్పాల కృష్ణమూర్తి, ఎర్ర హరికిషన్, సంయుక్త కార్యదర్శులుగా గొడితాల వెంకటేశ్వర్లు, వేముల వెంకటేశ్వర్లు, సరికొండ నరసింహారాజు ప్రచార కార్యదర్శిగా పబ్బతి వెంకటేశ్వర్లు,కార్యవర్గ



సభ్యులుగా ముక్కామల జానకి రాములు, ఏబెల్ శశి, ఎన్ .సీ. రోజా, పూసోజు పద్మ, పోతుగంటి వీరాచారి, జిల్లేపల్లి జానయ్య, కొర్రపిడత శ్రీనివాస్, లింగాల శ్రీనివాస్, కొండా లింగారావు, తదితరులను ఎన్ను కున్నట్లు తెలియజేశారు.సాహిత్య సాంస్కృతిక రంగంలో కవులు రచయితలను ఒక తాటిపై నడిపి సూర్యాపేట సాహిత్యరంగాన్ని సుసంపన్నం చేస్తామని, నూతన వర్తమాన కవులు రచయితలకు ప్రోత్సాహం ఇస్తూ వారి రచనలను వెలుగులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామన్నారు. తెలుగు భాషను సుసం పన్నం చేసే దిశగా అనేక కార్యక్రమాలు తీసుకుం టామన్నారు. కవిత్వ కార్యశాలలతో పాటు, తెలుగు భాష విస్తృతికి ఉన్నతికి తెలుగు భాషా ఉపాధ్యా యులను కలిసి కృషి చేసేలా ప్రయత్నం చేస్తామని



అన్నారు. పాఠశాలల్లో క్షేత్రస్థాయిలో విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన కవిత్వ, కథా పోటీలు నిర్వహించి ప్రోత్సహిస్తామని సూర్యాపేట జిల్లా రచయితల సంఘం ఆ బాధ్యతను తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన అనేకమంది కవులు రచయితలు సాహితీప్రియులు పాల్గొన్నారు.

డాక్టర్ పూరి సురేష్ శెట్టి ని సన్మానించిన భీమ చంద్రకాంత్



భానుపురి /వనపర్తి

కొత్తకోట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయము ప్రాంగణం లోనూతన శ్రీ వాసవి ఏసీ కళ్యాణమండపం ను ప్రారంభించాడు. కార్యక్రమా నికి శ్రీ వాసవి సేవా స మితి వ్యవస్థాపక అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్తకోట పట్టణ అధ్యక్షుడు భీమా చంద్రకాంత్ రాష్ట్ర నాయకుడు భీమా ప్రభాకర్ శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి ను సన్మానించారు. వీరితోపాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులను కూడా సన్మానించారు ఈ సందర్భంగా పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ నూతన హంగులతో ఫంక్షన్ అన్ని వసతులతో కూడిన కళ్యాణ మండపము నిర్మించినందుకు కమిటీ వారికి అభినందనలు తెలిపారు. మధ్య తరగతి కుటుంబాలకు రాయితీ కల్పించా లన్నారు. ఈ కార్యక్రమంలో మహ బూబ్నగర్ నుండి వచ్చిన ఆర్యవైశ్య ప్రము ఖులు, వనపర్తి ఆర్యవైశ్య ప్రము ఖులు సాయి కుమారస్వామి సూర్యనారాయణ, గుండా వెంకటేష్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఇటికూరు బుచ్చయ్య కార్యదర్శి శంభు వెంకటేశ్వర్లు పిఆర్ఓ మారం బాలీశ్వరయ్య రిటైర్డ్ ఎమ్మార్వో జనంపల్లి శ్రీరాములు ఏపూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకారుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు తోగిటి మురళి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాల ఆవరణలో ఈనెల 24వ తేదీన హైదరాబాద్లో సరూర్ నగర్ గ్రౌండ్ జరిగె స్వర్ణకార శంఖారావం భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్లు కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో స్వరాష్ట్ర ఉద్యమంలో విశ్వబ్రాహ్మణ పాత్ర గణనీయమైందని గుర్తు చేశారు. మళ్లీ దశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి బలిదానంతో పాటు 22 మందికి పైగా విశ్వబ్రా హ్మణులు ప్రాంతం చేశారని బంగారు తెలంగాణలో సమిదలుగా గా మారారు అన్నారు. రాష్ట్రం వచ్చిన విశ్వబ్రాహ్మణులకు జరిగిన మేలు ఏమి లేదన్నారు. పెద్దఎత్తున పెట్టుబడిదారులు కార్పొరేట్ కంపెనీలు జువెలరీ షాపులు ఏర్పాటుచేసి స్వర్ణకారులను చేతివృత్తులను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 50 సంవత్సరాలు నిండిన స్వర్ణకార వృత్తిదా రులకు నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, అన్ని బ్యాంకుల అప్రైజరలకు సీలింగ్ విధానం తొలగి ంచి సమాధానం కమిషన్ ఇవ్వాలని, జీవో



నెంబర్ 272 సవరణ చేసి అక్రమ రికవరీలను అరిక ట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం సలహాదారుడు నారాయణదాసు రామాచారి, జిల్లా కోశాధికారి బాణాల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు ఆకారపు పరిపూర్ణ జనరల్ సెక్రెటరీ నారాయణదాసు నరసింహ చారి, అమరావతి దామోదర్ చారి, అనుముల బ్రహ్మచారి సురేష్ నాగేంద్ర చారి,గోపి,ఉల్లి సుధాకర్, రాంబాబు నరసింహాచారి భాస్కరాచారి వీరాచారి కృష్ణమాచారి సాయి పాల్గొన్నారు

శ్రీ మహా లక్ష్మీ దేవి కరుణా కటాక్షాలు అందరిపై కలగాలి













భానుపురి /సూర్యాపేట కల్చరల్

శ్రీ మహాలక్ష్మి దేవి అమ్మవారి కరుణాకటాక్షాలు అందరిపై కలగాలని సంతోషిమాత దేవాలయం అర్చకులు బట్టారం వంశీకృష్ణశర్మ తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దేవాలయంలో ఈ సంతోషి మాత అమ్మవారు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు మహాలక్ష్మి దేవి భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భవాని దీక్ష మాతలకు దీక్షా పూజలతో పాటు చండీ హోమం రుద్ర హోమం నిర్వహించారు. శ్రీ మహాలక్ష్మి దేవి అలంకార భక్తులకు సామూహికంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్ర యంత్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల భాగంగా బ్రాహ్మణ ముత్తైదువకు సుహాసిని పూజ నిర్వహించారు. మంగళ నిరాజనం మంత్రపుష్పాలతో అమ్మవారిని కీర్తి పాటలు పాడారు. మహిళలు సామూహికంగా సౌందర్యలహరి శివానందలహరి లలితా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశ రావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ సహాయ కార్యదర్శి యమా వెంకటేశ్వర్లు,ఉత్సవ నిర్వాహ సభ్యులు గోపారపు రాజు, శ్రీ మహాలక్ష్మి అలంకరణ

చేయించిన భక్తులు రాచర్ల వెంకటేశ్వర రావు,మిరియాల శివ కుమార్, రాచర్ల కమలాకర్,దారం వెంకన్న, ఎర్రమల్ల ప్రసాద్, నూనే ప్రభాకర్, పోతుగంటి మల్లికార్జున్ కమిటీ సభ్యులు కక్కిరేణి పద్మ, తెడ్ల పల్లవి భక్తులు మహంకాళి కవిత, బచ్చు నీరజ, సోమా నవ్య, కంచర్ల లీల, విజయ లక్ష్మి,అర్చకులు అశోక్ మిశ్రా, రాఘవాచార్యులు, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మలతో బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమకారులు

భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేటకు రైల్వే కారిడార్ సాధన కోసం ఎదురుచూస్తున్న సూర్యాపేట జిల్లా ప్రజలు క్రియాశీలక ఉద్యమాల ద్వారా మాత్రమే సాధించుకోగలుగుతారని పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో భాగంగా 65వ రోజు శిబిరం వద్ద, 65వ నెంబర్ జాతీయ రహదారికి సమాంతరంగా రైల్వే కారిడార్ను సాధించుకోవాలని, పోరాటాలకు సంకేతమైన పోరు బతుకమ్మను పూలతో అలంకరించి పోరు పాటలు పాడి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేటకు రైలు మార్గం కోసం ఎదురు చూసిన ప్రజలు తమ కలలు సాకారం చేసుకునేందుకు ఇదే సరైన సమయం అన్నారు. అంతర్గత,బహిర్గత విచ్ఛిన్న శక్తులు ఎన్ని కుట్రలు పన్నినా రైల్వే కారిడార్ సాధన ఉద్యమం ఆగదని ఆమె అన్నారు. తెలంగాణ ప్రజల ఆడబిడ్డ బ్రతకమ్మ ప్రజా పోరాటాలకు సంకేతం అని, ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు అందించడం కోసం, తద్వారా రైల్వే కారిడార్ సాధించుకోవడం కోసం ప్రజలను సమాయత్తులను చేయడం కోసం పోరు బతకమ్మని పేర్చటం జరిగిందని అన్నారు. పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేటకు ఉద్యమాలు కొత్త కావని, ఉద్యమాల ద్వారా ప్రభుత్వాల మెడలు వంచి రైల్వే కారిడారు సాధించుకుంటామని ఆమె తెలియజేశారు.రైల్వే కారిడార్ సాధన కోసం ఇకముందు క్రియాశీలక ఉద్యమాలు నిర్వహిస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ





జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్,డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రేపాక లింగయ్య, జిల్లా కార్యదర్శి పాల్వాయి బిక్షం, జిల్లా అధ్యక్షులు ఉమర్, సి పి ఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, డాక్టర్ భూమిరెడ్డి, పేర్ల నాగయ్య, ఎర్ర అఖిల్ కుమార్, గొడ్డలి నరసయ్య తదితరులు సంఘీభావంతెలియజేశారు.కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షురాలు సూరం రేణుక,కోశాధికారి మోటకట్ల జయమ్మ, ఐతరాజు పద్మ, కట్టా కల్పన, పాల్వాయి అనసూయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి 65 మీదు గా బుల్లెట్ ట్రైన్ మొదటి అలైట్మెంట్ కు బిజెపి కట్టుబడి ఉంది

భానుపురి /హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన బుల్లెట్ ట్రైన్ ప్రధాన పట్టణాలు జాతీయ రహదారి 65 సమాధానం గా కొనసాగేందుకు బిజెపి కట్టుబడి ఉందని అపోహలు నమ్మవద్దుఅని మల్కాజ్గిరి ఎంపీ కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. సూర్యాపేట బుల్లెట్ ట్రైన్ సాధన అఖిలపక్ష పోరాట కమిటీ, బీజేపీ జిల్లా పార్టీ సంయుక్తంగా శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో సూర్యాపేట ఒక బుల్లెట్ ట్రైన్ కారిడారు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేసి బుల్లెట్ ట్రైన్ పక్కదారి పట్టిస్తున్న విషయంపై కమిటీ సభ్యులు వారికి విన్నవించారు. తెలంగాణరాష్ట్రంలో బిజెపి ఎంపీలు మంత్రులు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యుల కు తెలియకుండా రూటు ఎలా మారుస్తారని అన్నారు. బుల్లెట్ రైలు ఎప్పుడైనా వాణిజ్య పట్టణాలు నగరాలను కలుపుకొని వెళ్తుందని ఎవరిష్టం వచ్చినట్లు వారు మారిస్తే ప్రభుత్వాలు ప్రజా ప్రతినిధులు ఉన్నది ఎందుకని అన్నారు. బిజెపి ప్రభుత్వం బుల్లెట్ ట్రైన్ మొదటగా మంజూరు చేసిన విధంగా జాతీయ రహదారి 65 సూర్యాపేట మీదుగా కొనసాగేందుకు, కారిడార్ ఏర్పాటు చేసేందుకు కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. త్వరలో బుల్లెట్ ట్రైన్ సాధన కన్వీనర్ ప్రొఫెసర్ ఆరుట్ల



కేంద్ర రైల్వే శాఖ మంత్రి కి ఇక్కడ జరుగుతున్న బుల్లెట్ ట్రైన్ దారి మళ్లింపు ప్రచారంపై జేఏసీ తెలిపిన వివరాలను సూర్యాపేట బుల్లెట్ ట్రైన్ రైల్వే కారిడార్ ఏర్పాటుపై వారి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమ నాయకులను కేంద్ర రైల్వే మంత్రికి కల్పించనున్నట్లు తెలిపారు. ఈటల రాజేందర్ ను కలిసిన వారిలో జానకిరెడ్డి, మల్లు నాగార్జున రెడ్డి, ధర్మార్జున్, వెలుగు వనిత, బూర వెంకటేశ్వర్లు, జర్నలిస్టు భూపతి రాములు, సూర్యాపేట బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతా రెడ్డి, కడియం రామచంద్రయ్య ,తుక్కాని మన్మధ రెడ్డి ,వంగవీటి శ్రీనివాసరావు, దండ మురళీధర్ రెడ్డి, దండ శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, శుక్ర నాయక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి :

కట్టంగూరు సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్

-జలజీవన్, మిషన్ జల మహోత్సవంలో ప్రజలకు అవగాహన



భానుపురి /కట్టంగూర్:

నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ ప్రజలకు సూచించారు. జలజీవన్ మిషన్ జల మహోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఆమె అధికారులు పాలకవర్గ సభ్యులతో కలిసి నీటిని వృథా చేయకుండా పొదుపు వాడుకోవాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు నీటి పొదుపు ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నీరు విలువైన వనరని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి అవసరమైన మేరకే వినియోగించాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ గుండు రాంబాబు కార్యదర్శి శ్రావణ్ యర్కాల శశి శ్రీరామ్ సంధ్య వీరేశ్ మైనం ఉమ అంబేద్కర్ ఎకుల సుజాతా ఏనుగు సైదులు పుల్కారం శ్రీను గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు

ఎస్ ఐ ఆర్ పెండింగ్ దరఖాస్తులు సత్వారం పరిష్కరించాలి



-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





భానుపురి / యాదాద్రి భువనగిరి:

ఎస్ఐఆర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. శనివారం, ఎస్ఐఆర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, తదితర అంశాలపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న విచారణలను త్వరితగతిన పూర్తి చేసి, అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఓటర్ల అర్హతలను నిర్ధారించే సమయంలో సంబంధిత పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన వారికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు.ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు, అనర్హమైన నమోదు (లేదా) డూప్లికేట్ వివరాలు లేకుండా బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారులు తమ పరిధిలోని దరఖాస్తులు, ఓటర్ల వివరాలకు సంబంధించిన రికార్డులను భౌతిక పత్రాల రూపంలో సక్రమంగా నిర్వహించి, భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదును భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ దరఖాస్తులను ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో క్షుణ్ణంగా పరిశీలించి, నకిలీ, తప్పుడు, డూప్లికేట్ దరఖాస్తులు లేకుండా అర్హతలను నిర్ధారించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూఫారం-6, ఫారం7, ఫారం-8 లకు సంబంధించిన దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించి, పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఎలక్షన్ సూపర్ డెంట్ కృష్ణ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.